# పరీక్ష

(చలపతిరావుగారింట్లో ఓగది. గదిలో అలంకరణంతా అధునాతనంగా వుంటుంది. గది మధ్య ఓ టేబిలు, దానికి కుడివేపు రెండు కుర్చీలు, ఎడమ వేపు రెండు కుర్చీలు వుంటయ్. టేబిలుకు కొస్త దూరంలో ఎడమ వేపు బుక్ షెల్ఫు అగుపిస్తుంది. స్టేజి వెనుక భాగాన ఓ ద్వారం అగుపిస్తుంది. అది ఇంట్లోపలికి పోయేందుకు దారి. నౌకరు చంద్రయ్య, అత్రుతగా లోపల్నుంచివచ్చి పైమీదున్న తుండుగుడతో టేబిలు, కుర్చీలు తుడుస్తూ వుంటాడు. చలపతిరావుగారు ఇంటోపల్నుంచి వస్తారు. ఆయనకి యాభై ఏళ్ళకి తక్కువ వయసుండదు. భారీగల విగ్రహం. అతని కోరమీసాలు. చూస్తేనే భయమేస్తుంది.)

చలపతిరావు: (వస్తూ) ఏమిట్రా చంద్రయ్యా! ఎప్పుడూ లేదు ఇంత హుషారుగా పనిచేస్తున్నావు? విశేషమేమీ లేదు కదా?

చంద్ర: (తలెత్తిచూసి) ఓ! మీరా బాబుగారూ! చినబాబుగారనుకున్నానండీ! అడిలి పోయాను.

చల: హడలిపోవటమెందుకురా?

చంద్ర: (అర్థరిచ్చే పోజులో నిల్చుని) 'ఒరేయ్ చంద్రయ్యా! ఈ గదిలో వస్తువులూ సామానూ అన్నీ నేను మళ్ళీ తిరిగివచ్చే సరికి శుభ్రంగా వుంచాలి. లేకపోతే ఏంచేస్తానో తెలుసా' అని మరీ మరీ చెప్పిపోయారు గదండీ!

చల: (వింతగా) ఎందుకో, చెప్పాడా?

చంద్ర: ఏమో, తెలీదు బాబుగారూ! (తలగోక్కుంటూ) కాని, ఎవరో అమ్మాయిగారు వస్తుండారని మాటలమధ్య అన్నారండి.

చల: (ఉలిక్కిపడి) ఏ అమ్మాయిరా?

చంద్ర: ఏమో బాబుగారూ! ఆ యివరాలు నాకెట్టా తెలుసాయండీ!

చల: (స్వగతం) వీడి స్వతంత్రం తగలడ! ఆ విషయం నాతో మాటవరసకైనా అనలేదే! వాళ్ళమ్మతో చెప్పాడేమో! ఇంతకీ ఆ అమ్మాయి యెవరై వుంటుంది చెప్మా? కొంపదీసి వీడేమన్నా వ్యవహారం జరపటం లేదుగదా! దీని అంతేమిటో

పాత్రలు:

శర్మ

భూపతి

చలపతిరావు

నీరజ

చంద్రయ్య

తెలుసుకోవాలి (చరచరా యింట్లోపలికి పోతాడు.)

చంద్ర: ఏమిటో! అంతా అయోమయంగా వున్నాది (టేబిలు తుడుస్తూ వుంటాడు.)

[బైటనుండి 'చంద్రయ్యా' అన్న కేక.— 'వస్తున్నా చినబాబూ' అంటూ కుడివేపు చంద్రయ్య నిష్క్రమిస్తాడు. ఓ నిమిషం తర్వాత, భూపతి, అతనిప్రక్క నీరజ, నీరజ ప్రక్క శర్మ, కొస్త ముందు వెనకలో నడుస్తూ కుడివేపునుండి ప్రవేశిస్తారు.

"లలితశ్రీ"

భూపతి దుస్తులు ఐశ్వర్యాన్ని సూచిస్తాయి. నీరజ నవనాగరికంగా వుంది. పసిడి బొమ్మలా అందంగా వుంటుంది. శర్మ వేసిన బట్టలు సామాన్యంగా వుంటాయి.]

భూప: (గది చూపిస్తూ) ఇది సారూమ్ నీరజా! మా యింటికి నువ్వు రావటం యిదే ప్రథమం అనుకుంటాను.

నీరజ: (గదంతా ఓమారు కలయజూసి) ఔను భూపతీ! మీ యిల్లు చాలా పెద్దదిలా వుందే!

భూప: లోపల యింకా బోలెడు గదులున్నయ్. నువ్వు చూస్తానంటే వెళ్దాం.

నీరజ: అబ్బే! అవసరం లేదులే... (ఓ కుర్చీలో కూచుంటూ) కూర్చో శర్మా!

భూప: కూర్చోరా శర్మా!

(శర్మ, నీరజకి యెదురుగా కూర్చుంటాడు. భూపతి ఆమె ప్రక్కనే కూచుంటాడు)

భూప: అయితే, నువ్వొస్తున్నట్టు మా యిద్దరికీ వుత్తరాలు రాశావన్నమాట. ఏం నీరజా!

నీర: ఒకారు కాపోతే ఒకారైనా వూళ్లో వుంటారని అలా రాశాను. ఇద్దరూ వచ్చారు.. మరీ బావుంది కదూ! (నవ్వుతుంది.)

భూప: శర్మ, నిన్ను వాళ్ళింటికి తీసుకెళ్దామనుకున్నాడు. కాని, నేనే పడనివ్వలేదు. పాపం, వాళ్ళయిలు చాలా చిన్నది. పెద్ద, పెద్ద యిళ్ళల్లో అలవాటు పడ్డదానివి నువ్వు.. నీకు అక్కడ యిబ్బందిగా వుంటుందేమోనని, నేను మాయింటికి తీసుకొచ్చేశాను. కదురా శర్మా!

శర్మ: (మెలగా) ఔను...మరిక నేను వెళ్ళొస్తా నీరజా! మళ్ళీ అగుపిస్తాలే, పోతారా భూపతీ!

భూప: కూచోరా! యిప్పుడేం తొందరొచ్చింది? కాస్త కాఫీ తాగి వెళ్దువుగాని.

శర్మ: అది కాదురా నీరజ వస్తుందని మాయింట్లో వాళ్ళు యెదురు చూస్తూ వుంటారు.

భూప: (ఆశ్చర్యంగా) ఇంట్లో వాళ్ళంటే, యెవ్వరోయ్!

(నీరజ ఆత్రుతగా శర్మవేపు చూస్తుంటుంది.)

శర్మ: (మెలగా నవ్వి) మా అమ్మ, నాన్న, చెల్లాయ్.. నీళ్ళు: మరెవరున్నారు? వాళ్ళకి తెలియజెయ్యాలి. సరే.. వస్తా.

చంద్రయ్య సామాన్లు పట్టుకుని లోపలకు వస్తాడు.)

భూప: చంద్రయ్యా సామాను ఆ మూల పెట్టి, వెళ్ళి కాఫీ తీసుకురారా!

(చంద్రయ్య సామాన్లుపెట్టి లోపలికి వెళ్తాడు)

నీర: మనం కలుసుకుని, చాలా కాలమయింది కదూ భూపతీ!

భూప: ఔను నీరజా! పాత జ్ఞాపకాలు నెమరుకొస్తున్నయ్. ఏంరా శర్మా!

శర్మ: ఔనౌను...మనం ముగ్గురమూ కలిసేగా బీచ్‌కి పోతుండే వాళ్లం.




అయిదు యేండయినా అరవది యేండ్లయినా మీ వెంట్రుకలు నల్లగా, ఒత్తుగా నిగనిగలాడుచుండగలవు. ఏ వయసులోనైనా వెంట్రుకలు రాలకుండుటకు, నెరియకుండుటకు ఒకే ఒక సాధనం- కేశవర్ధని అందుచేత నేటినుండే "కేశవర్ధని" వాడుటకు మొదలు పెట్టండి.

కేశవర్ధని షాంపూ :
వెంట్రుకలను శుభ్రముగా, సువాసనగా నుంచును.

అంజన్ (కాటుక)
కంటికి కాంతి, చలువ, అందం యిచ్చును.

# కేశవర్ధని ప్రాడక్ట్సు

క్రాస్‌కట్ రోడ్ : : కోయంబత్తూరు

ఆంధ్రప్రదేశ్ యేజెంటు :
మెసర్సు : సూర్యకాంత్ & కంపెనీ,
1141, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ (ఆంధ్ర)

GP


## ★ పరీక్ష ★

నీర: అయితే, శర్మా నువ్విప్పుడేం చేస్తున్నట్టు?

శర్మ: ఆ ప్రశ్న అడగొద్దు నీరజా. (మొహం దించుకుంటాడు.)

నీర: అదిగో! అదే నాకిష్టం ఉండదు. వుత్తరాల్లో ఆ విషయం రాస్తే, ముఖాముఖీ కలుసుకున్నపుడు చెప్తానన్నావు. మరిప్పుడిలా అంటావేం.

భూప: (నవ్వి) చేస్తున్నది చిన్న వుద్యోగమని చెప్పుకోడానికి సంశయిస్తుంటాడులే నీరజా.

నీర: చిన్న వుద్యోగమంటే? (ఆశ్చర్యంగా శర్మవేపు చూస్తుంది. కాని, శర్మ జవాబివ్వడు.)

భూప: యు. డి. క్లర్కు. క్రమంగా ప్రమోషను వుంటాయనుకో.

నీర: బి. ఏ. చదివి చివరికి వెలిగించే వుద్యోగం యిదా?.

శర్మ: (బాధగా) మరేం చెయ్యను నీరజా. ఉద్యోగాలకోసం భగీరథ ప్రయత్నాలు చెయ్యాల్సిన యీ రోజుల్లో, కనీసం యీ వుద్యోగమైనా దొరికిందంటే అదృష్టవంతుణ్నే. ఈ మధ్యనే రెవిన్యూ యిన్‌స్పెక్టరుగా ఆర్డరు వేశారు. ఛార్జి తీసుకోలేదింకా.

భూప: చెప్పవేం? కంగ్రాట్యులేషన్స్ శర్మా. అయితే, త్వరలో గెజిటెడ్ ఆఫీసరు రాంకు కొట్టేస్తావన్నమాటే. వెరిగాడ్ చాల సంతోషంరా.

శర్మ: ఆ! ఏదో యిలా బతకనిదూ అంతలేసి ఆశలు పెట్టుకోవటం యెందుకు?

(చంద్రయ్య కాఫీ తెచ్చి చేరో కప్పు యిస్తాడు.)

శర్మ: (కాఫీ కప్పు ఖాళీచేసి టేబిలుమీద పెడుతూ) మరిక నే వెళ్ళొస్తారా భూపతీ! నీరజా, వస్తామరి...మా యింటికోసారి వస్తావు కదూ.

నీర: ఓ తప్పకుండా.

భూప: ఇంటికి వెళ్ళిమాత్రం యేం చేస్తావురా? మళ్ళీ వెంటనే తిరిగి వచ్చేయరాదూ సరదాగా కబుర్లు చెప్పుకుందాం.

నీర: ఔను శర్మా! చాలా కాలానికి కల్సుకున్నాం కదూ! హాయిగా కబుర్లు చెప్పుకు కాలం గడిపేయొచ్చు త్వరలో వచ్చెయ్.

శర్మ: సరే: ప్రయత్నిస్తాను. (నిష్క్రమిస్తాడు.)

(చంద్రయ్య ఖాళీ కప్పులు తీసుకుని లోపలికి పోతాడు.)

నీర: (శర్మ వెళ్ళిపోయినవేపే చూస్తూ) అప్పటికీ, యిప్పటికీ ఒకలాగున్నాడు శర్మ. ఏమీ మార్పురాలేదు.

భూపతి: నాలో మార్పు వచ్చిందంటావా నీరజా ?

నీర: నువ్వు చేస్తున్నది ఉద్యోగం కదూ: యుకుడదనం కొంచెం హెచ్చింది. కొంచెం లావయ్యావు కూడా భూపతీ! (చిన్నగా నవ్వుతుంది.)

భూప: (తనవేపు చూసుకొని సిగ్గుపడి) లావయ్యానంటావా ? అంత అధికంగా కాదే: అయినా యేం చెయ్యను ? ఆఫీసు గదిలో యెప్పుడూ అలా కూర్చుంటంవల్ల నేమో.

నీర: (కొంటెగా) అలా అనేకంటే, భోగాలు ఎక్కువవ్వటం వల్ల నేమో అంటే బావుంటుంది.

భూప: (ఉత్సాహంగా) నువ్వు మరీ కొంటెదానివయ్యావు నీరజా!

[సరిగా అదే సమయానికి చలపతిరావు లోపల్నుంచి వస్తాడు. అతణ్ణి చూస్తూనే బిక్కచచ్చిపోతాడు, భూపతి. లేచి నుంచుంటాడు. భూపతి అవస్థని అవగాహన చేసుకున్న నీరజ కూడా లేచి నుంచుంది.]

నీర: నమస్కారమండీ!

చల: (ఆమె వేపు పరకాయించి చూస్తూ) నమస్కారం. కూర్చో అమ్మాయ్ కూర్చో: (భూపతి వేపు ఓమారు తీక్షణంగా చూసి ఆమెకి ఎదురుగా కూర్చుంటాడు భూపతి నిల్చునే వుంటాడు) నీ పేరేవిటమ్మాయ్!

నీర: నీరజ...

చల: మీ నాన్నగారు యేంచేస్తున్నారు ?

నీర: డాక్టరండీ:

చల పేరు ?

నీర: వెంకట్రావుగారు.

చల ఎక్కడుంటున్నారు ప్రస్తుతం ?

నీర: గుంటూరులో.

చల: మా వాడు నీకెలా తెలుసమ్మాయ్!

నీర: మా నాన్నగారు కొన్నాళ్ళ క్రితం యిక్కడే వుండేవారండీ! నేను బి. ఏ. మొదటి సంవత్సరం వరకూ యిక్కడే చదివానమకోండి.

చల: ఓ! అలాగా మీరిద్దరూ చిరపరిచితు లన్నమాట (భూపతి వేపు చూసి) ఏంరా! యీమె వస్తుందని నాతో మాటవరసకైనా చెప్పలేదేం ?

భూప: (భయంగా) చెప్పదామనుకునే మర్చిపోయాన్నాన్నా: అమ్మతో చెప్పాను.

చల: (చిరుకోపంతో) వుద్ధరించావులే. ఆఁ...మంచి వంటకాలు చెయ్యమని మీ అమ్మతో చెప్పావా ?

భూప: చెప్పాను.

చల: అలాంటి వాటిల్లో వుడండుడి వేలే......ఈమెను మీ అమ్మకి పరిచయం చేశావా ?

భూప: (తడబడి) లే...లేదు నాన్నా.

...గా కొడుకు వేపు



మాతాశిశువులు

చిత్రకారిణి: శ్యామసుందరీ దేవి.

చూసి) ఏం ?

భూప: మీరు...లోపలున్నారని...

చల: (కటువుగా) నేను లోపలుంటే యేం? నేనేం క్రూరమృగాన్నా? మింగేస్తానని భయపడావా? పిచ్చి పిచ్చి వేషాలు వేయకండా నీరజను లోపలికి తీసుకెళ్ళు మీ అమ్మదగ్గిరకి. ఏం? (లేచినిల్చుంటాడు.)

భూప: అలాగే నాన్నా:

చల: (మెత్తదిగా) నీరజా: యిక నే వెళ్ళొస్తానమ్మా. ఆఫీసుకిపోవాలి. ఇక్కడ నీకేమీ యిబ్బంది కలగదులే. మళ్ళీవచ్చి నీతో మాట్లాడతా:

నీర: అలాగేనండి...

(చలపతిరావు నిష్క్రమిస్తాడు)

భూప: (తృప్తిగా నిట్టూరుస్తూ)

(45-వ పేజీ తరువాయి)

తయారుచేస్తాను. ప్రజలు విరివిగా నావద్దకు వచ్చి సొమ్మిచ్చి వాటిని తీసుకుంటారు. నేనాసొమ్ముతో బంగారం కొనగలను. ఇదే నేను బంగారము చేసే పద్ధతి" అని నవ్వాడు.

రాజు ఆ మాటలు విని ఆలోచిస్తూ, మరొకచోటికి వెళ్ళాడు. అక్కడ ఒక కంసాలి తన మిత్రునితో యిట్లా అంటున్నాడు:

"నేనూ బంగారముచేయగలను. నాకు బంగారముచేసే విద్య తెలుసు."

ఆ స్నేహితుడు "నీకెట్లా తెలుసు?" అని అడిగాడు.

కంసాలి ఇలా జవాబిచ్చాడు: "విను. ప్రజలు బంగారము తెచ్చి నాకిస్తారు. నేను దానిని వివిధ రూపములుగా ఆభరణములుచేసి వారికిస్తాను. వారిచ్చే ధనముతో నేను బంగారము కొంటాను. ఇదే నేను బంగారము చేసేపద్ధతి."

రాజు ఆ మాటలు విని ఒక చక్కని నీతి గ్రహించాడు. "బంగారమును యెవరూ చెయ్యలేరు. కష్టపడి పనిచేసి, పరిశ్రమ చేత మాత్రమే దానిని సంపాదించ వచ్చును," అనుకుని దొంగసన్యాసిపై ఆగ్రహించి తనకోటకు గబగబా వెళ్లాడు. కపట సన్యాసిని పట్టి తెమ్మని భటులకు ఆజ్ఞాపించాడు. ఈ సంగతి ముందే తెలుసుకొని ఆ సన్యాసి తన శిష్యులతో సహా ఆ వెండిని తీసుకొని పారిపోతుండగా రాజభటులు వాళ్ళను బంధించి వెండి లాక్కున్నారు. రాజు సన్యాసికి ఆతని శిష్యులకు కారాగృహ శిక్ష విధించాడు.

తన మంత్రి మొదటనే తనకు మంచి సలహా ఇచ్చినందుకు అతని తెలివి కెంతో సంతోషించి ఎంతో గౌరవించాడు. ★

## ★ పరీక్ష ★

(23-వ పేజీ తరువాయి)

రామయ్య: గాలివాన వెలిసినంత పని య్యింది. మా నాన్నగారితో యిదే అవస్థ నీరజా: నువ్వేమీ అనుకోకు. ఆయనగారి ధోరణే అంత: కొంత కోపిష్టి. అన్నమాట గాని, హృదయం నవనీతం.

నీర: (చిన్నగానవ్వుతూ) ఔనాను. అది పిస్తూనేవుంది. అయినా, తెలీకడుగుతాను— నువ్వేమిటి భూపతీ! మీ నాన్నగారి ముందు అలా మేకపిల్లలా గడగడ వణికిపోయావు!

భూప: (చిన్నబుచ్చుకుని) భయమని కాదుగాని......

నీర: (చప్పున అందుకుని) భక్తిఅంటావు. ఏం? అంతేలే.

భూప: అదే...అదే...

నీర: సరేగాని, మీ అమ్మగారి దగ్గరికి పోదాంపద భూపతీ:

భూప: వెళ్ళొచ్చులే నీరజా: అంత తొందరేముంది! అఁ...నీరజా...

నీర: చెప్పు భూపతీ: సందేహిస్తావేం?

భూప: (చుటూకలయజూసి) నామనసులో యిన్నాళ్ళుగా దాక్కొనివున్న బాధని యివ్వాళ వ్యక్తపరుస్తున్నాను. నీరజా! నువ్వెప్పుడు వస్తావోనని యెదురు చూశావంటే నమ్ము.

నీర: ఎదురుచూడ్డం యెందుకూ?

భూప: నా హృదయాన్ని నువ్వింకా గ్రహించలేదంటే, ఆశ్చర్యంగావుంది నీరజా! నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. ప్రతీ క్షణం నీ ధ్యాసే నాకు. (ప్రాధేయపడుతూ) కాదనకు నీరజా! నీ ప్రేమలోపడి, కొట్టుకు పోతున్న నన్ను, ఓదరికి చేర్చు. నువ్వు 'ఊఁ' అన్నావంటేచాలు — మనిద్దరికీ వివాహం జరిగిపోతుంది. నా జీవితాశయం నెరవేరుతుంది. వింటూవు:


నీర: (చిన్నగా నవ్వి) ఒకవేళ నేను ఒప్పుకుంటానే అనుకో! అయినా, మీ నాన్నగారు ఒప్పుకుంటారన్న నమ్మకం ఏది? ఆయన కళ్లురిమి చూశారంటేచాలు నీ కళ్ళు, చల్లబడుతుంది. నేను ఒప్పుకుని మాత్రం ప్రయోజనమేముంది"

భూప: మా నాన్నని ఒప్పించే బాధ్యత నామీద విడిచిపెట్టు నీరజా! నువ్వు అంగీకరిస్తే అదే చాలు...తరువాత విషయాలు నేను చూసుకుంటాను. నువ్వు 'ఊఁ' అను... అను నీరజా! (కుర్చీని కొంచెం ముందుకు లాగి కూర్చుంటూ ఆమె చెయ్యిని పట్టుకోబోతాడు. కాని ఆమె వైఖరి చూసి ఆగిపోయాడు)

నీర: (నిశ్చలంగా) తొందరపడకు భూపతీ! ఒక్క విషయం చెబుతాను విను. నువ్వు నన్ను ప్రేమిస్తున్నానని చెప్తున్నావు. నువ్వంటే నాకూ యిష్టమే. కాని, యిక్కడికి వచ్చాక నా అభిప్రాయాన్ని మార్చుకొన్నాను.

భూప: (ఆతురతగా) అదేమిటి నీరజా!

నీర: ఔను భూపతీ! నీది పిరికి ప్రేమ. ఆ ప్రేమకి స్థానమే లేదు. మీ నాన్నంటే నీకు చెప్పలేని భయం. అందుకే, నేను వస్తున్నట్టు కూడా ఆయనతో చెప్పలేదు. ఆయనముందు నిల్చుంటే, యేదో నేరం చేసినవాడిలా గజగజలాడిపోతున్నావు. అల్లాంటి భర్త కాదు నాక్కావల్సింది. తన ప్రేమని ధైర్యంగా



పెప్స్
గొంతు మరియు
గుండె బిళ్లలను
మీరు
సేవించేయడం
మీ దగ్గు త్వరితంగాపోవును
ఒక పెప్సును చప్పరించి, నొప్పిని పోగొట్టడూ గొంతు నొప్పిని, రొమ్ము పడిశెమును, దగ్గు లేక జలుబును కలిగించే క్రిములను చంపునట్టి చర్యను జరిపే అందరి శమనకర ఆవిరులను ఆస్వాదించండి. పెప్స తక్షణ శమనమును శీఘ్రనివారణను గలిగించును.
ఇందులో హానికర ఓషధులు లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.

రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు దగ్గులను త్వరితంగా నివారించును.
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-54 TEL.
సోల్ ఏజెంటు: దాదా & కో, 86, సైనప్పనాయకన్ వీధి మద్రాసు-1

# పరీక్ష

నలుగురిలో వెల్లడించే వ్యక్తినే నేను ప్రేమిస్తాను. అతనికి విలువిస్తాను. మరో విషయం —నీకు డబ్బుందని యెదుటివాళ్ళను చిన్నచూపు చూస్తావు. వాళ్ళని కించపరిచి, నీ అధికృతిని బైటపెట్టుకుంటావు. అది నా దృష్టిలో మరీ హేయం.

భూప: (గాభరాపడి) నేనెవర్ని కించపర్చాను నీరజా? మాటవరసకైనా నిన్నేమన్నా అన్నానా?

నీర: నన్నెందు కంటావు? నువ్వన్నది శర్మని!

భూప: ఏమన్నాను? ఏమీ అనలేదే!

నీర: జ్ఞాపకం తెచ్చుకో భూపతీ! శర్మ వుంటున్న యిల్లు చాల చిన్నదని, అతను చేస్తున్న వుద్యోగం సామాన్యమైనదని, సానుభూతి చూపించటంలో నీ అధికృత, యెదుటివాళ్ళను కించపర్చటమూ వ్యక్తమవటం లేదూ? నీకు హృదయం లేదు భూపతీ!

భూప: వీటికీ, మన పెళ్ళికీ సంబంధమేమిటి నీరజా! ఇవాళ విచిత్రంగా మాటాడుతున్నావు?

నీర: సంబంధం వుంది గనుకనే అంటున్నాను భూపతీ! ఇల్లాంటి వాతావరణం నాకు సరిపడదు. అసలు విషయం యింక దాచడ మెందుకు? చెప్తా విను. మా నాన్నగారు నాకోసం సంబంధాలు చూస్తున్నారు. కాని, నా దృష్టిలో నువ్వూ, శర్మా మిగిలారు. మీరిద్దరూ అప్పుడప్పుడు వుత్తరాలు రాస్తున్నారేమో, మర్చిపోలేకపోయాను. మీ యిద్దరిలో యెవర్ని వరించటమా అన్నదే సమస్య అయి కూచుంది. అక్కడ వుండి ఆలోచిస్తే, ఆ సమస్య సమస్యగానే వుండిపోతుంది. అందుకే స్వయంగా వచ్చేసాను మీ యిద్దరి మనస్తత్వాలు తెలుసుకోవాలనిపించింది. మా నాన్నగారుకూడా నా అభిప్రాయానికి వ్యతిరేకించలేదు. ఇప్పుడు తేలిపోయిం దేమిటీ అంటే, నా మనసు నిన్ను కోరటం లేదు.

భూప: (షాక్ తిన్నట్టు) నీరజా! అంత తేలిగ్గా కొట్టిపారేయకు. నా బాధ నీకు తెలీదు.

నీర: లాభం లేదు భూపతీ! నా మనసుకి వ్యతిరేకంగా పోలేను.

భూప: (సందేహంగా) అంటే, నీమనసు శర్మని కోరుతోందా?

నీర: అది, యిప్పుడు చెప్పలేను. కాని అతనిమీద కొంత అభిమానంవుంది. అతని ప్రశాంత హృదయాన్ని హత్తుకుంటోంది. నీలా అతను పిరికివాడు కాడు. నేను వస్తున్నట్లు అతను యింట్లో అందరికీ చెప్పాడు. ఎవళ్ళకీ అతను భయపడలేదు. నీకా ధైర్యం లేదు.

భూప: (కసిగా) కాని. ఒక్కటిమాత్రం జ్ఞాపకంవుంచుకో నీరజా! అతను పేదవాడు. జీవితమాధుర్యం యేమీ అనుభవించలేవు.

నీర: (నవ్వి) ఆభయం నాకు లేదు భూపతీ! మా నాన్నగారు ప్రయత్నిస్తే అతనికి మంచివుద్యోగం యిప్పించగలరు. లేకపోతే చదివించగలరు...

(శర్మ ప్రవేశిస్తాడు)

భూప: (అసూయగా) రారా శర్మా! అదృష్టవంతుడివి. నిన్ను వెదుక్కుంటూ నీరజ యిక్కడికి వచ్చినట్టుంది.

శర్మ: (అర్థంకాక) ఏమిట్రా నువ్వంటున్నది!

భూప: నీరజ నిన్ను తప్పించి యింకెవ్వర్నీ పెళ్ళిచేసుకోదట.

శర్మ: (కించపడి) పరిహాసాలకి సమయా సమయా లుండాలిరా భూపతీ!

భూప: (సీరియస్ గా) ఒట్రా! నిజం. కావాలంటే నీరజనే అడుగు.

(శర్మ చిత్తరపోయి నీరజవేపు చూస్తాడు. ఆమె మందహాసం అతణ్ణి ముగ్ధుణ్ణి చేస్తుంది)

నీర: శర్మా! మీయింటికి పోదాం పద.

శర్మ: అదేమిటి నీరజా!

నీర: అంతే! నా నిశ్చయానికి తిరుగుండదు. టాక్సీని పిలు.

భూప: అంత తొందరపడితే యెలా నీరజా! పోనీ, యీపూట యిక్కడభోజనం చేసి వెళ్ళు.

నీర: వద్దు భూపతీ! నేను మళ్ళీ మధ్యాహ్నం బండికి పోతాను. శర్మ యింట్లో కూడా ఓ రెండుమూడు గంటలుంటానంతే! నేను యిక్కడున్నానకో! మా నాన్నగారు రావటం, ఆయన యేవేవో ప్రశ్నలు వెయ్యటం, నేను బిడియపడ్డం, యివన్నీ యెందుకు? ఇప్పుడే పోతా......పిలు శర్మ టాక్సీని.

(ఏమీ అర్థంకాక శర్మ బైటికి పోతాడు)

భూప: ఇదే ఆఖరు నిశ్చయమా నీరజా?

నీర: ఔను భూపతీ: అలా అని మన స్నేహానికి భంగం రాదులే (నవ్వుతుంది)

శర్మ: (వస్తూ) అదిగో: టాక్సీ వచ్చింది నీరజా!

నీర: మరి వస్తా భూపతీ: మా అమ్మగార్ని కలవటం జరగలేదు. ఈసారి యెప్పుడయినా వచ్చి కలుసుకుంటాలే. గుడ్ బై (లేచి ముందు వెళ్తుంది)

శర్మ: ఏమిట్రా యిదంతా భూపతీ!

భూప: (వెటకారంగా) ఏమిటని చెప్పను: నా దురదృష్టం—నీ అదృష్టం. అంతే! ఒరేయ్ చంద్రయ్యా!

చంద్ర: (లోపల్నుంచి వస్తూ) ఏం బాబు గారూ:

భూప: ఆ సామాను తీసుకెళ్ళి టాక్సీలో పెట్టరా:

చంద్ర: ఏం బాబూ: అమ్మాయిగారు యెళ్ళిపోతున్నారా?

భూప: అదంతా నీకనవసరం...ముందు సామాను పెట్టు. (విసుగ్గా కసిరి కొట్టినట్టు అంటాడు)

(చంద్రయ్య సామాను తీసుకెళ్తాడు. భూపతీ, శర్మ కూడా బైటికి వెళ్తారు. కాస్సేపటికి బైట టాక్సీ 'బుర్' మంటూ పోయే చప్పుడు వినిపిస్తుంది. భూపతి రంగం మీదికి వస్తాడు. అతనివెంట చంద్రయ్య కూడా వస్తాడు)

చంద్ర: (తలగోక్కుంటూ) ఏం బాబు గోరూ: ఆ అమ్మాయిగోరు యింత అర్జంటుగా యెళ్ళిపోయారు:

భూప: (కోపంగా) నీకా విశేషాలన్నీ యెందుకురా నాజా! స్వరం (తగ్గించి తనలో తనే) యెంత అన్యాయం జరిగిపోయింది! సమయానికి యీ ముసలాయన వచ్చి నా జీవితమే నాశనం చేశాడు. నా ఆశలన్నీ అడియాసలయ్యాయ్:

చంద్ర: (ఆత్రుత ఆపుకోలేక) ఏమయ్యింది చిన బాబూ:

భూప: (కోపంగా) నోర్ముయ్ వెధవా! (చరచరా లోపలికిపోతాడు)

చంద్ర: (తనలో తనే) బాగుంది వరస: బాబుగారు కోపమంతా నామీదనే చూపిస్తున్నారే: ఏం జరిగిందో యేంటో. ఆ అమ్మాయి బాబుగార్ని వరించ లేదు గామోసు, తుర్రున యెళ్ళిపోయింది! ఏంటో యిచిత్రం! అనవసరంగా గదిలో సామానంతా నాచేత తుడిపించినాడు. బాబూ! (లోపలికి పోతుండగా)

...తెర...


46000 కేసులకు పైగా బాగు చేయబడినది

25. సంవత్సరములుగా ప్రఖ్యాతిగాంచినది!

PHONE 2729 టాన్సినాల్ ESTD 1933

TONSINOL (REGD)

గొంతుకండలు (టాన్సిలు) సమస్త గొంతువ్యాధులకు ఆపరేషనులేని మందు.




నాస్ట్రినాల్ NOSTRINOL

సమస్త ముక్కు వ్యాధులకు ప్రఖ్యాతిగాంచినది

అన్నిమందుల షాపులలో దొరకును

టాన్సినాల్ లేబొరేటరీ మద్రాసు 1